
ప్రజాశక్తి
ఆదివారం 10 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కందుకూరులో కండపోత వర్షం..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆరు గంటల వరకు కుండపోత వర్షం కురిసింది. దాదాపు గంటసేపు అగకుండా వర్షం కురవడంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయ మయ్యాయి. రోడ్లన్నీ వర్షం నీటితో నిండి పోవడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. గంటసేపు కుండ పోత వర్షం కురవడంతో కందుకూరు పట్టణంలోని వీధులన్నీ నీటితో నిండి కనిపించాయి.



కందుకూరులో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

-మరో ఆరుగురికి గాయాలు
-మృతులందరిది ఒకే కుటుంబం
జాతీయ రహదారిపై ఘటన



తుపాన్ వాహనంలో వేలాడుతున్న మహిళ మృతదేహం

ప్రజాశక్తి-ఉలవపాడు

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామికి బిడ్డ పుట్టెంత్రుకలు ఇచ్చేందుకు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం తిరుమల బయలుదేరింది ఓ కుటుంబం. మరో మూడు గంటల్లో తిరుపతి చేరుకుంటామనుకుంటున్న సమయంలో వారు ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనం ముందు వైపు వెళ్తున్న ట్రాలీ లారీని బలంగా ఢీకొట్టడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. ఈ సంఘటన నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం, చాగొల్లు సమీపంలో శనివారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై జరిగింది. పల్నాడు జిల్లా మాచర్ల మండలం కొత్త గణేష్ పురం గ్రామానికి చెందిన నంబూరి వెంకటేశ్వర్లు- సుభాషిణి దంపతులు. వీరు తమ కుమారుడు అభినయ కృష్ణ(2)కు మూడో ఏడాది వచ్చింది. బాబు పుట్టెంటికలు స్వామికి సమర్పించుకునేందుకు తమ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం తుపాన్ వాహనంలో తిరుమలకు బయలుదేరారు. అందులో వెంకటేశ్వర్లు, సుభాషిణి, అభినయకృష్ణతోపాటు వెంకటేశ్వర్లు తల్లి వెంకట నర్సమ్మ, మేనత్త రుక్మిణమ్మ, మావయ్య యర్రం శ్రీనివాసులు ఉన్నారు. వీరితోపాటు మరో ఐదుగురు సమీప బంధవులు, డ్రైవర్ మొత్తం ఆ వాహనంలో 11 మంది ఉన్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం మార్గమధ్యంలో చాగల్లు వచ్చే సమయానికి తెల్లవారు జామున ముందు వెళ్తున్న ట్రాలీ లారీని వెనుక నుండి తుఫాన్ వాహనం ఓవర్‌టేక్ చేయిబోయి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తుఫాన్ వాహనం బోల్తాపడి నుజ్జు నుజ్జు అయింది. ఘటనా స్థలంలో నంబూరు వెంకట నరసమ్మ(55) నంబూరి సుభాషిని (30) ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని, చంటి బిడ్డను అత్యవసర వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు తం లిస్తుండగా మార్గ మధ్యంలో మత్యువుతో పోరాడుతూ అభినయ కృష్ణ మతి చెందాడు. తీవ్ర గాయాలైన మరో ఇద్దరు కావలి వైద్యశాలలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో నంబూరు రుక్మిణమ్మ (55) ఎర్రం శ్రీనివాసులు(60) మతి చెందారు. ఈ ప్రమాదంలో కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతూ, వచ్చి రాని మాటలతో అభినయ కృష్ణ మార్గమధ్యంలో తన తండ్రి నంబూరు వెంకటేశ్వర్లు చేతుల్లోనే చివరి శ్వాస వదిలాడు. దీంతో తండ్రి వెంకటేశ్వర్లు నిర్ఘాంతపోయాడు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తల్లి, భార్య, బిడ్డ, మావయ్య, మేనత్త అందరూ ఒకే కుటుంబానికి చెందిన బంధువులు మృతిచెందడంతో ఒక్కసారిగా ఆ గ్రామంలో విషాధచాయలు నెలకొన్నాయి.



తుపాన్ వాహనంఢీకొన్న ట్రాలీ లారీ ఇదే..



ధర్నాకు సంబంధించిన లోగో

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆదాని స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా మండలంలోని కోడూరు పంచాయతీ మహాలక్ష్మి పురం గ్రామంలో ఈ నెల 10 వ తేదీన ఆందోళన నిర్వ హిస్తున్న ట్లు సిపిఎం మండల కమిటీ శనివారం వెల్లడించింది. "ఆదానీ స్మార్ట్ మీటర్లు వద్దు-పాత మీటర్ల ముద్దు " అ నే నినాదంతో నిరసన కార్యక్రమం జరుగుతుందని ఆ పార్టీ మండల కమిటీ పేర్కొంది. మహాలక్ష్మీపురం సెం టర్లో ఉదయం 10 గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది.

హైస్కూల్స్ అభివృద్ధికి కృషి

మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మూలపేటలోని బాలికల ఉన్నత పాఠశాల, విఆర్‌సి పాఠశాల ,ఆర్ ఎస్ ఆర్ పాఠశాలలను మంత్రి పరిశీలించారు. అనంతరం విఆర్‌సి పాఠశాలలో కార్పొరేషన్ ,విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. పాఠశాలల నిర్వహణపై వారికి ఆయన సూచనలు చేశారు. తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. పి4 కార్యక్రమం ద్వారా అన్ని స్కూల్స్ ని ఆధునీకరిస్తా మన్నారు. మూలాపేట బాలికోన్నత పాఠశాల ,ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్స్‌ని డిఎస్‌ఆర్ బ్రదర్స్ ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధుకీకరిస్తున్నారన్నారు. మరిన్ని పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు మరికొంతమంది ముందుకు వస్తున్నారన్నారు.. పేదపిల్లలకి విద్యనే ఆస్తిగా అందిస్తామన్నారు.కార్పొరేట్ తరహా విద్యను ఉచితంగా అందించేందుకు నగర పరిధిలోని 11 హై స్కూల్స్‌ని వచ్చే విద్యాసం వత్సరానికి సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారాయణ

ఆటో కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తే ఆటో డ్రైవర్లకు ఉపాధి సమస్యగా మారబోతుదని, దీనిపై ప్రభుత్వం ఆలోచన చేసి ఆటోడ్రైవర్లు జీవనోపాధి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పేర్కొన్నారు. ఫ్రీ బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ల కు ఎదురు కానున్న ఇబ్బందుల గురించి శనివారం తోట పల్లిగూడూరు, నెల్లూరు రూరల్, ఇందుకూరు పేట, కొడ వలూరు, బుచ్చి మండలాల ఆటో కార్మికులకు కరపత్రా లు పంపిణీ చేశారు. రాజా మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మహిళలకు ఉచిత ఉచిత ప్రయాణం పథకం ఆటోడ్రైవర్లపై ప్రభావం చూపుతుందన్నారు. కరోనా అనం తరం రవాణా రంగం తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో కిరాయిలు లేక ఇబ్బందిపడుతున్న ఆటోడ్రైవర్లుపై ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం వారికి గుదిబండగా మారుతుందన్నారు. ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ప్రత్యామ్నాయం ఏమిటనేది ఇంతవరకు ప్రభుత్వం వద్ద లేదన్నారు. రూరల్ అధ్యక్ష,కార్యదర్శులు పెంచలయ్య, లా వణ్ కుమార్, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అ ధ్యక్ష కార్యదర్శులు నాశిన పరశు రామయ్య, ఆరణి గో పి, కమిటీ సభ్యులు వెంకట శేషయ్య, కొడవలూరు మం డలం రాజుపాలెం కార్యదర్శి నున్నా సురేష్, శీనయ్య, ప్రసన్న, బాలకృష్ణ బుచ్చి మండల కార్యదర్శి రాధయ్య, మాల్యాద్రి ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాలతో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా ఏడో వార్డులో తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి రూబీ, పట్టణ మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా,నాయబ్ రసూల్, సయ్యద్ జహీర్,షేక్ చంటి, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు ఖుదుస్ , ఫాజిల్,మొదలగు వార్డు నాయకులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఇదే..

ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి-కందుకూరు : కావలి తహసీల్దార్ పి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కందుకూరు డివిజన్ రెవెన్యూ సర్వీసెస్ యూనిట్ ఎలక్షన్స్ శనివారం జరిగాయి. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ ఎస్ విజయ్ భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మధుసూదనరావు, వైస్ ప్రెసిడెంట్‌గా1కె లక్ష్మి ప్రసన్న, వైస్ ప్రెసిడెంట్2గా భార్గవి, వైస్ ప్రెసిడెంట్3గా కె అంజలయ్య, సీనియర్ అసిస్టెంట్, జనరల్ సెక్రటరీగా ఎంయల్‌యన్ రాజు, జాయింట్ సెక్రటరీ1 శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా శ్రీదేవి, హనుమాయమ్మ, ట్రెజరర్‌గా రమణయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా:టి శింగయ్య,జె సాయి తేజ,సిహెచ్ ప్రభావతి,డిస్ట్రిక్ట్ కౌన్సిలర్స్‌గా శ్యామ్, కె కోటయ్యలు ఎన్నికైయ్యారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మద్దాలి బాబు కుమారుడు మద్దాలి వెంకట రామకృష్ణ ధర్మ పత్ని సింధూరి, కుమార్తె చుండూరు వెంకట శ్రీదేవి భర్త రవికుమార్ సహకారంతో పొన్నలూరు మండలంలోని కంద్రిక,పాత శింగరబొట్ల పాలెం,ముప్పాళ్ళ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు 4 కూలింగ్ వాటర్ క్యాన్ లను అందజేశారు. మద్దాలి రామకృష్ణ మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీని వాసులు, సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్, సభ్యులు చిన్ని శ్రీనివాసరావు, మురారి శెట్టి శరణ్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు చేయాలి

ప్రజాశక్తి కందుకూరు : ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ కందుకూరు బ్రాంచ్ కార్య నిర్వాహ సమావేశం ఏ వరప్రసాద్ అధ్యక్షతన శనివారంకందుకూరు ఎల్ఐసి కార్యాలయం ఆఫీస్ ఆవరణలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య మాట్లాడుతూ ఏజెంట్ల నుంచి వసూలు చేసే ప్రొఫెషనల్ టాక్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలసీలపై విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెంట్లకు పాత కమిషన్ ను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు . యూనియన్ నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బి వెంకట్రావు, కందుకూర్ బ్రాంచ్ నాయకులు ఎం మల్లికార్జున రెడ్డి ,బి మధు, రాజేశ్వరాచారి , పి వెంకటేశ్వర్లు ,సిహెచ్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులు అభివృద్ధి చెందాలి

మేయర్ పి. స్రవంతి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని మేయర్ పి స్రవంతి ఆకాంక్షించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన భవన్ లో ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ హాజరయ్యారు. ముందుగా వెన్నెలకంటి రాఘవయ్య, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురుకుల పాఠశాలల విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలను చూసి వారిని అభినందించారు. క్రీడలు, వ్యాపారాలు, రాజకీయాలు వంటి అన్ని రంగాలలో గిరిజనులు ముం దుకు రావాలని చదువు కోవాలని చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని సూచిం చారు. ఐటి డి ఏ పి ఓ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన మండలి సలహాదారు సుబ్బయ్య, డి వి ఎం సి మెంబెర్ మాకాని వెంకటేశ్వర్లు, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



గిరిజనులపై కక్ష సాధింపు సరికాదు

ప్రజాశక్తి - సైదాపురం

మండలంలోని మండలం చికవోలు గ్రామంలో గిరిజనులు , ఎరుకుల ప్రజలతో కలిసి ఆదివాసులు దినోత్సవం కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్,మాట్లాడుతూ చీకవోలు గ్రామం ఎస్‌టి కాలనీని 1999వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 307 కింద అక్కడ గిరిజనులకు ఇళ్ల స్థలాలను కేటాయించిందన్నారు. రాజకీయ కక్షలో భాగంగా 25 సంవత్సరాల తర్వాత మళ్లీ చెరువు పోరంబోకుకి సంబంధించిన స్థలంలో ఇల్లు కట్టారని, వెంటనే ఖాళీ చేయాలని అధికారులు గత వారం నుండి గిరిజనులు (ఎరుకులు)లను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. సిఐటియు నాయకులు పి శ్రీనివాసులు, మాట్లాడుతూ గిరిజనులను ఉన్నపలంగా ఖాళీ చేయాలనడం దారుణమన్నారు. ఎలాంటి నోటీస్ కూడా ఇవ్వలేదన్నారు.ఆల్ ఇండియా ఎరుకుల పోరాట హక్కుల సమితి ఇట్టా వెంకటేశ్వర్లు, గిరిజన సమైక్య జెఎసి తిరుపతి జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు గిరజనులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ కనీసం గ్రామాన్ని కూడా సందర్శించకపోవడం దారుణమన్నారు. గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. పి మధు, చెంచు కృష్ణయ్య రవి స్థానిక గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు అల్లాడి గోపాల్



పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు. ఎమ్మెల్యే, మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆన్లైన్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయడం ఎంతో సంతప్తిని ఇచ్చింది. ఈ రోజు భగత్ సింగ్ కాలనీలో పట్టాలు అందుకున్న 633 మందికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడ ఏ అవకాశం ఉన్నా పేదలకు సాయం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. నెల్లూరులో చొరవ తీసుకుని అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి మహిళలకు పట్టాలిచ్చిన నారాయణకు అభినందనలు"అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదలను ఆదుకునేందుకు సూపర్ సిక్స్ సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని....ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీలు వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆడబిడ్డలకు మరింత మేలు జరుగుతుందని సిఎం అన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మస్తానమ్మ, సయ్యద్ సబీహా అనే మహిళలు సిఎంతో మాట్లాడారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ పథకం కింద మండలములోని 40 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలను వైద్య అధికారులు డాసాయి ప్రియాంక డాక్టర్ రమ్య రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఐరన్ లోపు ఉన్న గర్భవ తులందరూ తప్పనిసరిగా ఆకు కూరలు పౌష్టికా హారం తోటి ఐరన్ మాత్రలు తీసుకోవాలని వైద్య అధికారులు తెలిపారు. కాన్పు అయ్యే వరకు గర్భవతులు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు బలహీనంగా ఉన్న గర్భవతులకి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిం చి అవసరమైన మందులు సరఫరా చేశారు. పేషంట్లకి మధ్యాహ్న భోజనములోకి దాత మేకల మాల్యాద్రి ద్వారా పండ్లు, వేరుశనగ ముద్దలు, బిస్కెట్లు కొబ్బరి నీళ్లు అందజేశారు వై జె సిబ్బంది ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని వైసిపి నాయకులు కామినేని చిన్న అంజయ్య - సుజాత కుమారుడు వివాహానికి కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరై నూతన వధూ వరులు అరుణ్ కిరణ్ - ప్రశాంతి లను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య,వైసీపీ మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ మాచేపల్లి మాల్యాద్రి, చీమల శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

'బుర్రా' విస్తృత పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నియోజకవర్గంలోని శనివారం పలు వివాహాలకు,గహప్రవేశాలకు, నిశ్చితార్థాలకు హాజరయ్యారు. శుభకార్యం నిర్వహిస్తున్న ప్రతి కుటుంబం బుర్రా మధుసూదన్ యాదవ్ కు స్వాగతం పలికారు.వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాచరు. ఆయన వెంట ముఖ్య నాయకులు ఉన్నారు.



బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో..

'రక్షా బంధన్' వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో శనివారం " రక్షాబంధన్ " వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీ కట్టి వారి క్షేమాన్ని కోరగా బాలురు సంతోషంతో తగిన బహుమానాలను అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, .విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్రబాబు ఉన్నారు.

పలుచోట్ల రక్షాబంధన్

అన్న చెల్లెల అనుబంధానికి, ప్రేమకు తార్కానమైన రాఖీ పౌర్ణమి సందర్భంగా వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కు మహిళా నాయకురాలు రాఖీ కట్టి శుభాకాంక్షలను తెలిపారు. మహిళా నాయకురాళ్లను ఆశీర్వదిస్తూ బుర్రా మధుసూదన్ యాదవ్ బహుమతలు ఇచ్చి ఆశీర్వదించారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు వసంత ,అంగన్‌వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి ,ముస్లిం నాయకురాలు తదితరులు ఉన్నారు.



బుర్రా మధుసూదన్ యాదవ్‌కు రాఖీ కడుతున్న మహిళా నాయకులు

కూటమి ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం : వైసిపి

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా ఓట్ల కోసం ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను దగా చేసిందని టళిఃతీబీతీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కాకాని పూజిత రెడ్డి విమర్శించారు. శనివారం జిల్లా వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలను అభివద్ధి ,సాధికారతవైపు అడుగులు వేయించిన జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులకు, కార్యకర్తలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల తరఫున పోరాడే సోదరులపై అక్రమ కేసులు బనాయించి వేధించడం చాలా బాధాకరమన్నారు. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేసేందుకు రాష్ట్రాన్ని ఎలా తాకట్టు పెట్టాలని ఆలోచిస్తున్నారని ఆమె ఎదవ చేశారు జిల్లా మహిళా అధ్యక్షురాలు కాకుటూరి లక్ష్మీ సునంద ,జిల్లా అంగన్వాడి వింగ్ అధ్యక్షురాలు పాల లావణ్య, రాష్ట్ర అంగనవాడి విభాగం కార్యదర్శి వెంకట జ్యోతి టీపి గూడూరు జడ్పిటిసి సభ్యురాలు ఎంబటి శేషమ్మ ,నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి, సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి ,సూళ్లూరుపేట మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ ,నెల్లూరు రూరల్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ,పార్టీ నాయకులు అరుణమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకాని పూజిత



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని ముదివర్తిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమావేశం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1957వ సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు పాఠశాలలో చదివిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి వారి ఆశీస్సులు తీసుకొన్నారు. పాఠశాలలోని పాతతరం, కొత్తతరం విద్యార్థులు ఎంతో సంతోషంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 1300 మంది పాతతరం కొత్త తరం విద్యార్థులు, 139 మంది ఉపాధ్యాయ బృందం హాజరు అవడంతో పాఠశాల ప్రగణం మొత్తం కిటకిటలాడింది. ముందు రోజు నుంచే పాఠశాలను ముజీర్ ఆధ్వర్యంలో పాఠశాలను రంగురంగు జెండాలతో, మంచి సూక్తులతో, 1957 సంవత్సరం నుండి 2023 సంవత్సరం ప్రతి 10వ తరగతి బ్యాచ్ వారి ఫ్లెక్సీలతో పాఠశాల మొత్తం అందంగా అలంకరించడంతో వచ్చిన ప్రతి 10వ తరగతి వారు వారి చిన్న నాటి ఫొటోలను చూసి మురిసి పోయారు. కార్యక్రమానికి ఎంఇఒ సునీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, పాఠశాల చైర్మన్ శ్రీ శేషు కుమార్, కార్యక్రమ నిర్వహకులు రాఘవేంద్ర, ముజీర్, రంగారెడ్డి, వెంకటరమణయ్య, రవి, సుబ్బారెడ్డి, చాంద్‌బాషా, బషీర్, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వర్గీకరణతో మాదిగల అభివృద్ధి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఎస్‌సి వర్గీకరణ ద్వారా మాదిగలు అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతారని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కృష్ణ మాదిగ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల గ్రామం అరుంధతీయవాడలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు దర్శగుంట శీనయ్య ఆధ్వర్యంలో శనివారం డప్పులతో ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయ్ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం స్థానిక కమిటీ హాల్ వద్ద ఎంఆర్‌పిఎస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మాదిగ మందకృష్ణ 2024లో ఎస్‌సి వర్గీకరణకు సుప్రీంకోర్టులో దాఖలు వేశారన్నారు. దానికి అనుగుణంగా నేడు తీర్పు రావడం సంతోషకరమన్నారు. గతంలో మాదిగలకు రిజర్వేషన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇందులో భాగంగా ఈ గ్రామంలో జెండాను ఎగరవేసి మాదిగలకు వర్గీకరణపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ నాయకుడు దర్శిగుంట శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ కోవూరు ఇన్‌ఛార్జి వెంకటరమణయ్య, కొడవలూరు ఇన్‌ఛార్జ్ కిష్టయ్య, దర్శిగుంట సునీల్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి కోవూరు : సాంఘిక సంక్షేమ బిసి వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఎల్‌చ్చి షాలినీ అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ బాల బాలికల వసతిగహాల సముదాయంలో రెండవ శని వారం వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రతి విద్యార్థి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయట అంగళ్లలో దొరికే చిరు తిండిలను సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలన్నారు. వసతి గృహ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ, జ్యోతి రాణి, తదితరులున్నారు.

పూర్తిస్థాయిలో రేషన్ పంపిణీ


ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో గత నాలుగు సంవత్సరాలుగా పూర్తిస్థాయిలో కార్డుదారులకు రేషన్ అందక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొని ఉండే ఈ నేపథ్యంలో కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దీనిపై ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ విషయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నేతలు జెట్టి మదన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు నాయుడు, రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, మైనార్టీ నేతలు మసూద్, జహంగీర్, హరి, శ్రీనివాసులు, జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జహంగీర్, తదితరులున్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం డాక్టర్ వి.గీతారెడ్డి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఆగస్టు 12 నుండి మండలంలో ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండజోల్ 200 మిల్లీ గ్రాములు, రెండు నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ 400 మిల్లీగ్రాములు టాబ్లెట్లు మింగించాలని ఆమె సూచించారు. ప్రైవేట్ స్కూల్ యజమాని వారు కూడా పైకార్యక్రమాన్ని సహకరించాలన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్ పేట మండల హెడ్‌క్వార్టర్ పరిధిలో రోడ్ల నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆరు మోటార్ బైకులను, మూడు ఆటోలను, ఒక కారును పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, హెల్మెట్టు ధరించాలని, వాహనాలకు సంబంధించినటువంటి పత్రాలను కచ్చితంగా అందుబాటులో ఉంచుకోవాలని, మద్యపానం సేవించి డ్రైవ్ చేయకూడదని, పలు వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీలలో స్థానిక ఎఎస్ఐ విక్రమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ఐసిఐసిఐ బ్యాంకు ఆఫీసర్ సుభాన్ తన తల్లి హసీనా బీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శనివారం కావలి కావేరిగుంట గిరిజన కాలనీలో గిరిజనులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంకు ఆఫీసర్ దంపతులు సుభాన్, చాందినీ, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ డాక్టర్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, ఐసిఐసిఐ బ్యాంకు ఈక్విటీ ఆఫీసర్ వెంకట్, హెచ్.డి.ఎఫ్.సి. ఆఫీసర్ దిలీప్, తులసి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేదలైన గిరిజనులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసిన సుభాన్, చాందినీ దంపతులను మనోహర్‌రెడ్డి, తాతిరెడ్డి అభినందించారు. వారు మాట్లాడుతూ గిరిజనులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు.

పశు వైద్య శిబిరం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ గ్రామంలో ఎపిఎస్‌ఆర్‌డి స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జయచంద్ర పాల్గొని 15 పశువులకు గర్భకోశ పరీక్షలు, 77దేగ దూడలకు, 220గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, 28 పశువులకు పలు రకాల పరీక్షలు చేసి చికిత్స చేశారు. కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌డి సిబ్బంది సుబ్బరాజు, ఆంథోని, ఎపిహెచ్.డి.శ్రీనివాసులు, కంపసముద్రం సహాయకులు సురేష్, ఇద్దపాడు ఏహెచ్ఎ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మోటార్ బైక్‌ను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-మర్రిపాడు : ఐద్వేల్ గ్రామం నుండి మోటార్ బైక్‌పై సొంత గ్రామానికి వస్తున్న వారిని ఐద్వేల్ వైపు వెళ్తున్న కారు ఢీకొన్న ఘటన నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై గంగంట సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మాదే వ్యక్తి, మాదెల్ల పాపకు తీవ్రగాయాలయ్యాయి. క్షత గాత్రులను 108 వాహనంలో ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. తీవ్ర గాయాలైన మహిళను, మాదెళ్ళ పాపమ్మ మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. వీరు మర్రిపాడు మండలం ఇస్కపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందినవారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విష సంస్కృతికి రామిరెడ్డి బాటలు

- దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వ్యాఖ్యలు

ప్రజాశక్తి-కావలి



కూల్చిన శిలాఫలకం పరిశీలిస్తున్న ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

ప్రశాంతంగా ఉండే కావలి నియోజక వర్గంలో మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విష సంస్కృతికి బాటలు వేస్తున్నారని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం కావలిరూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో వైసిపి నేతలు కూల్చిన "జలజీవన్ మిషన్ శిలాఫలకం", పైలాన్ ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ 6వ తేదీ అర్ధరాత్రి జకరయ్య అనే వైసిపి నేత ఆధ్వర్యంలో కరెంటు తీసేసి, జల్ జీవన్ మిషన్ పైలాన్, శిలాఫలకాన్ని జెసిబితో ధ్వంసం చేసి శిథిలాలను ట్రాక్టర్‌తో తరలించారన్నారు. దాంతో కావలిలో వైసిపి నేతల రౌడీయిజం మరోసారి బయటపడిందన్నారు. మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆదేశాలతోనే ఈ శిలాఫలకం, పైలాన్ ధ్వంసం చేశారన్నారు. మత్స్యకారుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఇలాంటి పనులు చేపడుతున్నారన్నారు. నియోజక వర్గంలో అల్లకల్లోలం సృష్టించడానికి మాజీ ఎంఎల్ఎ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా అనంతపురం నుంచి మనుషులను తీసుకొని వచ్చి కావలి ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేలా కరెంటు వైర్లపై తాళ్లతో కట్టిన రాళ్లు వేస్తున్నారన్నారు. కావలిలో తనకు, తెలుగుదేశం పార్టీకి వస్తున్న విపరీతమైన ఆదరణ ఓర్వలేక దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉన్న గ్రామాల్లో ప్రజల నుండి వ్యతిరేకత వచ్చేలా కుట్రలు పన్నుతూ నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ప్రాంతాల నుంచి మనుషులను తీసుకువచ్చి అనేక ప్రాంతాల్లో కరెంటు తీసేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వైసిపి నేత జకరయ్య ట్రాక్టర్, జేసిబిలతో పైలాన్‌ను కూల్చేశారని, తిరుపతి, రాజు, యానాదయ్య అక్కడే ఉండి ధ్వంసం చేపించారన్నారు. టిడిపి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నాలను విస్తృతంగా చేస్తున్నారని మండిపడ్డారు. 30వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో తాము గెలిచామని, ప్రతాప్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టారని అందుకే కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రతాప్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. దానిని తాము తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. కావలి ప్రజల జోలికి వచ్చినా, ప్రభుత్వాస్తులు జోలికి వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. కనీసం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిపై, ప్రజలపై కనీస గౌరవం లేదని, అందుకే ఆ శిలాఫలాకాన్ని ధ్వంసం చేశారన్నారు. తనపై ఎలాంటి ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గంలో చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలే తన పని తనానినికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పెద్దఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు, మత్స్యకార కాపులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..

- పుర యాప్‌లో ఫిర్యాదు చేసినా స్పందన కరువు
- అడ్వకేట్ రెహమాన్ ధ్వజం

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న అడ్వకేట్ రెహమాన్

పట్టణంలోని 8వ వార్డులోని చింతంవారి వీధిలో మున్సిపాలిటీ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయని, పుర యాప్‌లో ఫిర్యాదు చేసినా, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని అడ్వకేట్ రెహమాన్ ధ్వజమెత్తారు. శనివారం ఆయన పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తాను చిన్ననాటి నుంచి చింతంవారి వీధిలోనే పుట్టి పెరిగానని అయితే గత 30 సంవత్సరాల క్రితం ఈ వీధిలో డ్రెయినేజీ సిమెంట్ రోడ్డు నిర్మించారన్నారు. అయితే మళ్లీ నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీలను పాత డ్రెయినేజీలపై కాకుండా ముందుకు జరిపి నిర్మిస్తున్నారని తద్వారా సిమెంట్ రోడ్డు కుదించకపోతుందన్నారు. అలా రోడ్డు కుదించుకుపోవడం వల్ల ఆటోలు రావాలన్నా, ఎమర్జెన్సీ అయినప్పుడు అంబులెన్సులు రావాలన్నా చాలా ఇబ్బందిగా మారుతుందన్నారు. ఈ విషయంపై తాను మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. అలానే పుర యాప్‌లో కూడా జరుగుతున్న విషయాన్ని పొందు పరిచినా ఇంతవరకు చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వేయడంలో తప్పు పట్టడం లేదని ఉన్న రోడ్డును ఎదావిదంగా నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బంది ఉండదని తెలిపారు. మరికొందరు కాలువలను ఆక్రమించికట్టుకున్నా వాటిని సైతం వదిలేసి మా ఇంటి ముందు ఉన్న గోడలను పగల గొట్టడం జరిగిందన్నారు. రోడ్డును కూడా నేరుగా కాకుండా వంకరటింకరగా నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ రోడ్డు ట్రంకు రోడ్డు వెనుక ఉండే రోడ్డు కాబట్టి ట్రంకు రోడ్లో ఎప్పుడైనా ధర్నాలు కానీ రాస్తో రోకాలుగాని మీటింగ్స్ కానీ జరిగినప్పుడు ఈ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయన్నారు. వీటన్నింటిని కూడా మున్సిపల్ అధికారులు పరిగణలోకి తీసుకోకుండా ఎందుకు ఇలా నిర్మిస్తున్నారో అంతు పట్టడం లేదన్నారు. తాను ఎవరి మీదనో ఆరోపణలు చేయడం లేదని ఉన్న వాస్తవాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. అసలు ఈ రోడ్డు కాంట్రాక్టర్ ఎవరో కూడా తెలియదని కనీసం ఆయన అయినా ఇవి గమనించాలి కదా అని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోని ఒక న్యాయవాదిగా చూస్తూ ఉండలేనని తాను చేయాల్సింది చేసి చూపిస్తానని హెచ్చరించారు.

విద్యాలయాలకు మరో రూ.106 లక్షలు

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు నియోజక వర్గం పరిధిలోని పలు విద్యాలయాలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంజూరు చేశారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించారు. మర్రిపాడు మండలం నందవరంలోని ఎపి మోడల్ స్కూల్‌కు రూ.15లక్షలు, పల్లిపాడు ఎంపిపిఎస్‌కు రూ.13.05 లక్షలు, మర్రిపాడు ఎంపిపిడబ్ల్యూ ఉన్నత పాఠశాలకు రూ.11.05 లక్షలు, అనుమసముద్రంపేట మండల కేంద్రంలోని ఎపి మోడల్ స్కూల్‌కు రూ.15లక్షలు, ఎఎస్‌పేట హిందూ పాఠశాలకు రూ.5.09 లక్షలు, అనంతసాగరం ఎంపిపిఎస్‌కు రూ.8.05 లక్షలు, చేజర్ల మెయిన్ ఎంపిపియస్ పాఠశాలకు రూ.3 లక్షలు, ఆత్మకూరు వెస్ట్ ప్రాథమిక పాఠశాలకు రూ.35.20 లక్షలు వంతున మౌళిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గంలో 8 పాఠశాలల మౌలిక వసతులు అభివృద్ధి కోసం రూ.106 లక్షలు మంజూరైనట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

ప్రయివేట్ వైద్యశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆత్మకూరు అర్బన్ పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ షేక్ అస్మా శనివారం ఆత్మకూరు పట్టణంలోని ప్రయివేట్ వైద్యశాలలను, ల్యాబ్‌లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ప్రయివేట్ వైద్యశాలల యజమానులకు ఆసుపత్రికి రిజిస్ట్రేషన్, పోల్యూషన్ సర్టిఫికేట్ గురించి అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే తీసుకునే జాగ్రత్తలపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆసుపత్రులలోని ల్యాబ్‌లను పరిశీలించి అందులో నిర్వహించే పరీక్షలను సక్రమంగా చేయాలని సిబ్బందికి సూచించారు. మందుల షాపులను తనిఖీ చేసి ఎమెర్జెన్సీ మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని విచారించారు. ఎమెర్జెన్సీ వార్డులో ఉన్న రోగులతో మాట్లాడి అత్యవసరమైతే 108 ద్వారా నెల్లూరు వైద్యశాలకు రెఫర్ చేయాలని తెలిపారు. ఆమెవెంట ఎంపిహెచ్ఇఒ సుధాకర్, ఎల్‌టి సుధాకర్, ఎంపిహెచ్ఎ జి.రవీంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



నెల్లూరులో...

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శనివారం గిరిజన భవన్ నందు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (యానాదులు) నెల్లూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మేయర్ పి.స్రవంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వ నుండి చెందాల్సిన అన్ని సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజన కుటుంబాల్లో ప్రతిఒక్కరికీ ఆధార్ కార్డులు ఉండాలన్నారు. వారి కోసం అన్ని గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గిరిజనులకు తమ పనుల కోసం ఏ సమయంలోనైనా తనను కలవచ్చన్నారు. గిరిజనులు గ్రామాల వారీగా వలస వెళ్లే సంప్రదాయాలు స్వస్తి పలకాలన్నారు. ఒకే గ్రామాన్ని ఎంచుకొని అన్ని రకాల గుర్తింపు కార్డులను కలిగి ఉండి ప్రభుత్వ పథకాలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ వేడుకల సందర్భంగా సమీకత సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడారు. ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అధికారులను, పాఠశాల అధ్యాపకులను, బడి పిల్లలను ప్రాజెక్టు డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి అభినందించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం బోగోలు గ్రామ పంచాయతీలోని రామాపురంలో ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎరుకల వీరుడు ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి నిధుల నుండి సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేశామని చెప్పినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. వర్షంవస్తే వీధులలో నడిచే పరిస్థితి లేనప్పటికీ పాలకులు ఈవైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. మండల కార్యాలయానికి ఆనుకుని ఉన్న గిరిజన గ్రామమే ఈ దుస్థితిలో ఉంటే మారుమూల గిరిజనుల ప్రాంతాల పరిస్థితి చెప్పనవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకల గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బోగిరి ప్రభాకర్, గిరిజన నాయకులు చంద్రబాబు, ఏసేపు, క్రాంతి, సుధాకర్, కోటేశ్వరి, పద్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో గిరిజన బాల బాలికలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవంపై అవగాహన పెంచుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని మాజీ ఎస్‌సి ఎస్.టి. అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. శనివారం వెంగళరావు నగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ఎం.మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దు బిడ్డలైన త్యాగమూర్తులు కొమరం భీం బిర్సాముండా లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఎదగాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర శ్యాం సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి గిరిజన కాలనీ బాల బాలికలు విద్యాబుద్ధులు నేర్చుకుని గిరిజన గురుకులాలలో ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు అల్లూరి సీతారామరాజు, ఐఎఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ గిరిజనుల కంటి వెలుగు వెన్నెల కంటి రాఘవయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో హిందీ మేడమ్ శాకమూరి సుగుణ, పి.ఇ.టి రమేష్ చంద్ర, క్రాఫ్ట్ టీచర్ జి.సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కర్రతో దాడి

- తలపై తీవ్ర గాయం

ప్రజాశక్తి-కొడవలూరు



మండలం లోని పాత వంగల్లు వడ్డీపాలెం గ్రామానికి చెందిన వల్లెపు జయచంద్ర పై గుణశేఖర్ కర్రతో దాడి చేయడంతో జయచంద్రకు తలపై తీవ్ర గాయమైంది. బాధితుడు కొడవలూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు వివరాల మేర కు... పాత వంగల్లు గ్రామానికి చెందిన కిష్టయ్య లక్ష్మమ్మలు శనివారం జయచంద్రతో పిల్లలతో క్రికెట్ ఆడిస్తున్నావని గొడవపడ్డారు. దాంతో కృష్ణయ్య కుమారుడు గుణశేఖర్ కర్రతో దాడి చేసినట్లు వారు తెలిపారు. ఈ ఘటనలో జయచంద్రకు తలపై తీవ్రగాయమైంది. ఎస్ఐ కోటిరెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఆత్మకూరులో రాఖీ పండుగ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం పట్టణంలోని వాడవాడల గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. పుట్టింటి నుంచి మెట్టినింటికి వెళ్లిన చెల్లెళ్లు అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కటట్టి ఈ బంధం జన్మజన్మలు కొనసాగాలని ఆశీర్వాదం పొందారు. పట్టణంలోని పలు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలను ఇచ్చివేడుకలను జరుపుకున్నారు. మరికొందరు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్లకు చీరలు ఇచ్చి ఒడి బియ్యం పోసిం సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. చిన్నారులు కూడా ఒకరికొక్కరు రాఖీని కట్టుకుని తమ అనుబంధాన్ని చాటారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులకు రక్షాబందన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం తుపాన్ నగర్, జంగాల కాలనీలో నివాసం ఉంటున్న డయాలసిస్ వ్యాధిగ్రస్తుడు శివలింగం చిన్న బాబుకు అత్యవసర వైద్యం చేయించడం కోసం నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా సంస్థ సభ్యులు కె.శ్రీనివాస రావు - లలిత, మార్టూరు పరమేశ్వరి, పోలిశెట్టి శ్రీనివాసులు - హరిత, జి సుజాత, ఎం వి ఎన్ ప్రసాద రావు,శాంతి వర్ధన్, సుధాకర్ - విశాలాక్షి, సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖితల సహకారంతో రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ శివలింగం చిన్న బాబు డయాలసిస్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ ఉన్నాడని తెలిపారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో సంయుక్త సేవా సంస్థను ఆశ్రయించినట్లు తెలిపారు.



నినాదాలు చేస్తున్న విఆర్ఎలు

విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలి

ప్రజాశక్తి-వింజమూరు

గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేలును అమలు చేయాలని విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చయ్య డిమాండ్ చేశారు. శనివారం వింజమూరులోని తహశీల్దార్ కార్యాలయం దగ్గర జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులైన విఆర్ఎలను పదోన్నతులు కల్పించాలని కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని అదనపు డ్యూటీలను రద్దుచేసి నామినీ విఆర్ఒ విఆర్ఎ నో విఆర్ఎలుగా గుర్తించాలని ప్రతినెలలో వేతనాలను 1వ తేదీ ఇవ్వాలని పక్క తెలంగాణ రాష్ట్రంలో విఆర్ఎలకు విస్తున్న విధానాన్ని ఎపిలో కూడా అమలు చేయాలని కోరారు. విఆర్ఎల కష్టాన్ని ప్రభుత్వం పరిశీలించి వారికి తగిన విధంగా వేతనాలు చెల్లించాలని కోరారు. విఆర్ఎల సమస్యల పైన 18, 19, 21 తేదీలలో విజయవాడలో జరిగే సమావేశాలలో తమ డిమాండ్ అని కూడా ప్రభుత్వం దృష్టికి తెలియజేసి ప్రభుత్వం ద్వారా అమలు చేసే విధంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఖాదర భాషా, గౌరవ అధ్యక్షులు సుందరయ్య, ఉపాధ్యక్షులు యూ పెంచలయ్య, కోశాధికారి రాంబాబు, కమిటీ సభ్యులు ఎస్ కే హిమాం సాహెబ్, అంకయ్య, హజరత్, జనార్ధన్, పోలయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లచ్చయ్య, కార్యదర్శి ఓబులేసు, ఉపాధ్యక్షులు నారాయణ, వింజమూరు నూతన కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి బోయిళ్ళ పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30గంటలకు నిర్వహించ బడునని, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ఈ సమావేశంలో ఎన్‌ఆర్ఇజిఎస్ పనులు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, తాగునీటి శాఖ, గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖలకు సంబంధించి, ఐసిడిఎస్ శాఖలపై సమీక్ష అధ్యక్షుల అనుమతులతో ఇతర అంశాలపై తీర్మానాలు జరుపబడునని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు. జెడ్‌పిటిసిలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **సుధీర్ రెడ్డి** వురఫ్ **అల్లూరు వెంకట సుధీర్ రెడ్డి**, తండ్రి **మస్తాన్ రెడ్డి** వురఫ్ **చిన్న మస్తాన్ రెడ్డి**, డోరు నెం.123/3 రు, తిరువేంగడపురం, 2వ వీధి, చూలైమేడ, చెన్నై, తమిళనాడు రాష్ట్రం అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి **అల్లూరు నాగమోహన్ రెడ్డి** గారి వద్ద నుండి రిజిష్టర్డు **సెటిల్‌మెంటు పత్రం తేది: 28-12-2020 డాక్యుమెంటు నెం.10397/2020 (ఎస్ఆర్ఓ, నెల్లూరు)** ద్వారా సంక్రమించినదని, అదే సమయములో సదరు **నాగమోహన్ రెడ్డి** సదరు ఆస్తికి సంబంధించి **ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం.7152/2008, 7126/2008, 1955/2008** మరియు **5623/1990 ర్లు** ను నాక్లయింట్‌కు ఇచ్చివున్నారు. **తే02-08-2025** దిన నాక్లయింట్ సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లును నవాబుపేట లోని జలకన్య సెంటర్‌లో జెరాక్స్ తీసుకొంటుండగా సదరు **ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.7216/2008** కనబడకుండా పోయినది. నా క్లయింట్ చుట్టుప్రక్కల ఎంత వెతికినను ప్రయోజనం లేకుండా పోయినదని చెప్పుచున్నారు. సదరు ఒరిజినల్ లింకు **డాక్యుమెంటు నెం.7216/2008** ఎవ్వరికైనను దొరికినయెడల నా క్లయింట్ అడ్రస్సుకు గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు గానీ అందజేయవలసినదిగా కోరడమైనది. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు / అభ్యంతరములు ఉన్నయెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి **7 రోజులలోపల** నా క్లయింట్ అడ్రస్సుకు గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, నెల్లూరు నగరంలోని పడారుపల్లి ఏరియాలోని, సర్వే నెం.52 రు, భూమి లే అవుట్ చేయబడి కొండాయపాలెం గ్రామ పంచాయితీ వారి వలన తే05.04.1970 దిన పి.ఆర్.నెం.4 రు గా అప్రూవ్డ్ కాబడిన, సదరు ప్లాను దాఖలా ప్లాట్లులో నెం.124 రు ప్లాటు విస్తీర్ణం 60 అంకణములు లేక 480 చ॥గ॥ లు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** లే అవుట్ రోడ్డు, **దక్షిణం:** నెం.125 రు ప్లాటు, **పడమర:** లే అవుట్ రోడ్డు, **ఉత్తరం:** ఆర్.శాంతకుమారి గారి నెం.117 రు ప్లాటు విస్తీర్ణం 33 అంకణములా 24 చదరపు అడుగులు స్థలం కొంత వరకు, నెం.116 రు ప్లాటు స్థలం కొంత వరకు. యీ హద్దులలోని 60 అంకణములు లేక 480 చ॥గ॥లు ఖాళీ స్థలమున్ను, యిందుకు సంబంధించిన యావత్తు యాజమాన్య హక్కులతో సహా.

G.S.R. RAVI TEJA REDDY,
B.Com., LLB., LLM.,
Advocate, Door No.23/1150/140, Near Pyramid,
Lecturers Colony, Magunta Lay-out North,
S.P.S.R. Nellore - 524 003. Cell: 7013 455 477.

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 340 / 2025

Pokkina Lakshamma - Claimant
Versus
1. Polamreddy Adinarayana
and 2 others - Respondents

Notice

To,
R1. Polamreddy Adinarayana
S/o **Sanjeeva Reddy,** Driver of the Town Bus Bearing No.AP-26-TB-7612, Native of D.No. 370-B-560, Raghavendra Colony, Kondapur, Serirangampalli, Rangareddy-500084. Presently Residing at Thatiparthi, Andhra Pradesh-524309.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే22-08-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

B.V.Satish Babu @ Reddy, B.Sc., M.L.,
Ch.Sujana, B.A., B.L.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE AT THIRUPORUR
M.C NO. 3 / 2025

Sharmela Begum ...Petitioner
VS
Mr. Shaik Sameer Ahamad
S/o. **Sk. Khaleshvalli** ...Respondent

PRIVATE NOTICE

To,
Mr. **Shaik Sameer,** Son of **Kalesha Vali,**
No. 11/29/7/5, Ramurthy peta,Kavali,
Nellore district, Andhra Pradesh- 524201.
Please take notice that in the above matter the DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE AT THIRUPORUR was pleased to order notice to you for your appearance on **18-8-2025 at 10.30 am** Adv Vidya Devarajan, Chennai for petitioner Mrs. Syed Sharmela Begum,Wife of Shaik Sameer ,Flat no-103,1st floor, A block, Red Rose, ETA star,OMR, Padur,Chennai-603103.

Sharmela Begum
Petitioner

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 524 / 2024

Union Bank of India formally known as **Andhra Bank,** A.K. Nagar Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
M/s. My Computers,
Prop. **Chennakesava Reddy**
Nellore. - Defendant

Notice

To,
M/s. My Computers,
Prop. **Chennakesava Reddy,**
#4, First Floor, Subbaiah Complex, Near Sridhar Nursing Home, Fathekhanpet, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే20-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 1122 / 2023

Union Bank of India formally known as **Andhra Bank,** A.K. Nagar Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
Manojas Nice Collection,
Prop. **Chitrakavi Sumitra,**
Nellore. - Defendant

Notice

To,
Manojas Nice Collection,
Prop. **Chitrakavi Sumitra,**
W/o **Chitrakavi Srinivas,**
Old D.No. 26-03-1455, New D.No. 26-02-150, Opp. Nippo Center, Savitri Nagar, 5th Street, Vedayapalem, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే04-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**